# ప్రాధేయపు పదము

కటకటా మీకెంత । కరుణలేదయ్య

యిటువచ్చి యడుగమా । కిది పద్ధతయ్య

ఏదయా మీదయా । మామీద లేదు

యింతసేపుంచుట । యిదిమీకు తగునా?

ఉత్తమాజనులార । చిత్తగించండి

ఆలస్యముంచకం । డాకలవుతుంది

ఆకళ్ళచేత, మీ వాకిళ్ళలోను

ఉంచుట మీకిది । మంచిపని కాదు

పావులా బేడైతె । పట్టేది లేదు

అర్ధరూపాయిస్తే । అంటేదిలేదు

ముప్పావులా యిస్తే । ముట్టేది లేదు

రూపాయి యిస్తేను । ప్రాపకము కాదు

హెచ్చువరహా యిస్తే । పుచ్చుకొంటాము

పైపావులా మాకు । పప్పుబెల్లాలు

తెప్పించి కట్నంబు । లిప్పించరయ్య

శీఘ్రమే పంపుడీ । శ్రీమంతులార



మాగంటి వంశీ మోహన్ www.maganti.org maganti.org@gmail.com